క్లుప్తంగా

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



సబ్ జైల్‌లో రికార్డులు పరిశీలిస్తున్న జడ్జి మధుబాబు

చింతలపూడి : స్థానిక సబ్ జైల్‌ను న్యాయసేవా కమిటీ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి సి.మధు బాబు శనివారం సందర్శించారు. ముద్దాయి లకు అందిస్తున్న ఆహారం, వసతి సదుపాయా లపై ఆరా తీశారు. వంటశాలను, స్టోర్ రూమ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఖైదీలకు చట్టాలపై అవగాహన కలిగించారు. కార్యక్ర మంలో న్యాయవాదులు ఏసుపాదం, పారా లీగల్ వాలంటీర్ ఎండీ అక్బర్ ఆలీ, జైల్ ఉపకారాగార అధికారి కృపానందం, జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగురాలికి వీల్‌చైర్ అందజేత



దివ్యాంగురాలికి వీల్‌చైర్ అందించిన ఆశిబాబు తదితరులు

జంగారెడ్డిగూడెం: స్థానిక అగాపే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం దివ్యాంగురాలికి వీల్‌చైర్ అందజేశారు. అగాపే వ్యవస్థాపకుడు బిరుదుగడ్డ ఆశిబాబు స్థానిక దాంగేనగర్‌కు చెందిన వెంకటలక్ష్మికి అందించారు. హైదరా బాద్‌కు చెందిన సీహెచ్ విజయశ్రీ కుమారుడు ప్రీతం ఆర్థిక సాయంతో వీల్‌చైర్ కొనుగోలు చేశామన్నారు. కార్యక్రమంలో సామాజికవేత్త కేఎల్ఎన్ ధనకుమార్, రోటరీ అధ్యక్ష కార్యద ర్శులు ఊడా గోపి, బవిరిశెట్టి హనుమాన్ తిలక్, డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి మాబు సుభాని తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం



దాత దీప్తికి విరాళం బాండ్ పత్రం అందిస్తున్న ఆలయ ఏఈఓ

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన పథకా నికి ఏలూరుకు చెందిన మొగలాపు దీప్తి శని వారం రూ.1,00,011 విరాళంగా అందజేశారు. తొలుత కుటుంబ సమేతంగా స్వామి, అమ్మవా ర్లను దర్శించారు. అనంతరం ఈ విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమచేశారు. దాతకు ఆలయ ఏఈఓ పి.నటరాజారావు విరాళం బాం డ్ పత్రాన్ని అందించారు.

వృద్ధులకు కంటి పరీక్షలు



బోడిగూడెంలో దుప్పట్లు పంచిన దృశ్యం

పోలవరం రూరల్: పోలవరంలోని గాంధీ స్మారక వృద్ధాశ్రమంలోని వృద్ధులకు నేత్ర వైద్యాధికారి ఎస్‌జీఎస్ శ్రీనివాస్ కంటి పరీక్షలు చేశారు. రాజమండ్రికి చెందిన ధైర్యం ఫౌండే షన్ సౌజన్యంతో 45 మంది వృద్ధులకు కంటి పరీక్షలు చేసి, అవసరమైన వారికి కళ్లజోళ్లు అం దజేశారు. భోజన సౌకర్యం కల్పించారు. కంటి జాగ్రత్తలపై పలు సూచనలు, సలహాలు అం దించారు. పలివెల రవీంద్రబాబు ఆర్థిక సాయంతో ఇటికలకోట, కొమ్ముగూడెం, బోడి గూడెం గ్రామాల్లోని 30 మంది గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలివెల విజయరాజు, కళ్యాణి, తూము చం ద్రావతి, వెలిదిండి సూర్యనారాయణ తదిత రులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఏపీసీని కలిసిన సీఆర్ఎంటీలు



ఏపీసీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీఆర్ఎంటీలు

లింగపాలెం: విద్యా సంబంధిత విషయాల్లో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా త్వరి తగతిన పనులు పూర్తి చేయాలని ఏలూరు జిల్లా సమగ్ర శిక్ష అదనపు కోఆర్డినేటర్ కుర్రేళ్ల పంకజ్ కుమార్ అన్నారు. జిల్లాలోని సీఆర్ఎం టీలు మర్యాదపూర్వకంగా పంకజ్ కుమార్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వీరిలో కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి జె.రవీంద్ర, అకాడమిక్ మోనిటరింగ్ అధికారి రామారావు, సీఆర్ఎంటీ జిల్లా అధ్య క్షులు కమలాకర్, సీఆర్ఎంటీలు పాల్గొన్నారు.

కరెంట్ లేక తాగునీటికి కటకట

- హ్యాండ్ బోరుపైనే ఆధారం
- గిరిజనుల ఆవేదన

కుక్కునూరు: అన్నీ ఉన్నా అనుభవించేందుకు వీలు లేదన్న సామెత మాదిరిగా తమ పరిస్థితి తయారైం దని గుండంబోరు గ్రామానికి చెందిన గిరిజనులు వాపోతున్నారు. వాటర్ ట్యాంక్, పైప్‌లైన్ కనెక్షన్ ఉన్నా నీరురాక బిందెలు పట్టుకొని హ్యాండ్ బోర్ల వద్దకు పరుగుతీయాల్సిన దుస్థితి నెలకొందని ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. కుక్కునూరు మండలం గొమ్ముగూడెం పంచాయతీ గుండంబోరు గ్రామం లో 100 గిరిజన కుటుంబాలు నివాసిస్తున్నాయి. వీరు కొన్నేళ్లుగా తాగునీటి కోసం హ్యాండ్ బోర్లు, తవ్వుడు బావులపైనే ఆధారపడే వారు. వీటిపైనే గ్రామం మొత్తం ఆధారపడి రావాల్సి రావడంతో నీటికి ఇబ్బందులు ఎదుర్కొనేవారు. గ్రామ సమీపంలోని వాగు నుంచి నీరు సరఫరా చేయాలని పలుమార్లు అధికారులకు, నాయకులకు విన్నవించినా సమస్య పరిష్కారం కాలేదు.

పాలకులు స్పందించాలి

2019 వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టడం స్థానిక నాయకులు నీటి సమస్యను ఎమ్మెల్యే తెల్లం బాలరాజు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఆదేశాల మేరకు సుమారు రూ.25 లక్షలకు పైగా వ్యయంతో వేలేరుపాడు మండలం వసంత వాడ గ్రామ సమీపంలోని పెద్దవాగు వద్ద బోరు ఏర్పాటు చేశారు. గుండంబోరు, గుండుగూడెం గ్రామాల్లో ఓవర్ హెడ్ ట్యాంక్‌లను నిర్మించి పైప్‌లైన్లు ఏర్పాటుచేశారు. గ్రామంలోని ట్రాన్స్‌ఫా ర్మర్‌కు విద్యుత్ కనెక్షన్ ఇస్తే లోఓల్టేజ్ సమస్య ఏర్పడుతుందని వసంతవాడ గ్రామ రైతులు అడ్డు చెప్పడంతో నీటి సరఫరా నిలిచిపోయింది. ఈ నేప థ్యంలో ఎన్నికల కోడ్ రావడం, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తాగునీటి సమస్య మొద టికి వచ్చిందని గిరిజనులు వాపోతున్నారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వీరస్వామి స్పందిస్తూ నీటి సమస్య పరిష్కారానికి అన్ని పనులూ పూర్తిచేశామ ని, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం లేదా మరో ట్రాన్స్‌ఫార్మర్‌కి విద్యుత్ కనెక్షన్ ఇస్తే నీటి సర ఫరా ప్రారంభమవుతుందని తెలిపారు.



హ్యాండ్ బోరు వద్ద నీరు పట్టుకుంటున్న గుండుగూడెం గ్రామస్తులు

కరెంట్ కనెక్షన్ ఇవ్వాలి



గత ప్రభుత్వంలో గుండం బోరు, గుండుగూడెం గ్రామాల్లో నీటి సమస్య పరిష్కారానికి రెండు ఓవ ర్‌హెడ్ ట్యాంక్‌లు నిర్మిం చారు. పైప్‌లైన్లు కూడా ఏర్పాటు చేశారు. విద్యుత్ కనెక్షన్ ఇస్తే నీటి సరఫరా అవుతుంది. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసేందుకు విద్యుత్ అధికారులు తగిన ఏర్పాట్లు చేయకపోవడంతో గిరిజనులు నీటి కోసం అల్లాడుతున్నారు.

– సోడే సాధు, ఎంపీటీసీ సభ్యుడు, దాచారం

తరచూ తనిఖీలు నిర్వహించండి

పోలవరం రూరల్: సంక్షేమ కార్యక్రమాలపై మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా తనిఖీలు చేస్తేనే లోపాలు తెలుస్తాయని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. పోలవరం మండల పరిషత్ కార్యాలయం లో ఆయన శనివారం మధ్యాహ్న భోజన పథకం, అం గన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహారం పంపిణీ, జలజీవన్ మిషన్ పథకాలపై సమీక్షించారు.

తీసుకోని రుణాలకు చెల్లింపా!

పోలవరం మండలం మెత్తాపుకోట, ఉడతపల్లి గ్రామాల్లోని డ్వాక్రా గ్రూపు సభ్యులు స్త్రీనిధి ఉన్నతి రుణాలు తాము తీసుకోకుండానే చెల్లించాలంటూ వెలుగు కార్యాలయం సిబ్బంది చెబుతున్నారని మహిళలు ఆరోపిస్తున్నారు. 2022లో నాటి సీఏ తమతో వేలి ముద్రలు వేయించుకుని, తమకు తెలి యకుండా రుణాలు తీసుకుందని పేర్కొన్నారు. సమస్యను ఎమ్మెల్యే బాలరాజు దృష్టికి తీసుకెళ్లగా విచారణకు ఏపీఎం జేమ్స్‌ను ఆదేశించారని మహిళలు తెలిపారు.

శ్రీవారి క్షేత్రంలో భక్తుల కోలాహలం



శ్రీవారి ఆలయ అనివేటి మండపంలో భక్తుల రద్దీ



అనివేటి మండపంలో కోలాట నృత్యాలు

ద్వారకాతిరుమల: శ్రీవారికి ప్రీతికరమైనరోజు కావడంతో ద్వారకాతిరుమల దివ్య క్షేత్రంలో శని వారం భక్తులు పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి స్వామివారి దర్శనార్థం వేలాదిగా భక్తులు ద్వారకాతిరుమలు తరలివచ్చారు. దీంతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. ఆలయ తూర్పు రాజగోపుర ప్రాంతం, అనివేటి మండపం, వైకుం ఠం క్యూ కాంప్లెక్స్, దర్శనం క్యూలైన్లు, ప్రసాదం, టికెట్ కౌంటర్లు, కేశఖండనశాల, నిత్యాన్నదాన విభాగాలు భక్తులతో కిక్కిరిశాయి. అనివేటి మండ పంలో పలువురు మహిళలు ప్రదర్శించిన కోలాట నృత్యాలు అలరించాయి. సాయంత్రం వరకు శ్రీవారి క్షేత్రంలో భక్తుల రద్దీ కొనసాగింది. ఆది వారం రద్దీ మరింతగా పెరిగే అవకాశం ఉందని ఆలయ అధికారులు చెబుతున్నారు.

పోడు భూములకు పట్టాలివ్వాలి



అధికారికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

కుక్కునూరు: పేద వర్గాల గిరిజనులు సాగు చేసు కుంటున్న పోడు భూములకు తక్షణమే ప్రభుత్వం పట్టాలివ్వాలని గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శని వారం మండలంలోని బెస్తగూడెం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో అధికారులకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో వర్సా పాపారావు, వర్సా నాగేశ్వరావు, పొట్ల లక్ష్మయ్య, చిన లక్ష్మయ్య, అర్జున్ ఉన్నారు.

19 మందికి ఉద్యోగాలు



ప్రభుత్వ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహిస్తున్న దృశ్యం

బుట్టాయగూడెం: స్థానిక ప్రభుత్వ కళాశాలలో శనివారం నిర్వహించిన జాబ్ మేళాలో 19 మం ది నిరుద్యోగ యువతీయువకులు వివిధ ఉద్యోగాలకు ఎంపికయినట్టు జిల్లా నైపుణ్యాభి వృద్ధి సంస్థ అధికారి ఎస్ జితేంద్ర తెలిపారు. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్తంగా నిర్వహిం చిన ఈ మేళాకు 52 మంది యువతీ యువకులు హాజరైనట్టు పేర్కొన్నారు. కార్యక్ర మంలో వైస్ ప్రిన్సిపాల్ స్వాతి, లగ్జరీ ల్యాండ్ లార్డ్, శ్రీరామ్ చిట్ ఫండ్స్ కంపెనీల ప్రతిని ధులు, జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి కె.ప్రవీణ్, కోఆర్డినేటర్ రామకృష్ణ, రాధ, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలపై కొవ్వొత్తులతో నిరసన

కుక్కునూరు: రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెం చి సామాన్యులపై భారాలు మోపడం బాధాక రమని సీపీఎం మండల కార్యదర్శి బయ్యన శ్రీను విమర్శించారు. పెరిగిన విద్యుత్ భారలపై శని వారం మద్రిపాడు ఆర్అండ్ఆర్ కాలనీలో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ అధికారం లోకి వస్తే కరెంటు చార్జీలు పెంచబోమని, నాణ్య మైన కరెంటు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచే శారు. అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే ప్రభుత్వం ఇష్టారాజ్యంగా చార్జీలు పెంచారని దుయ్యబట్టారు. ఎన్నికల హామీలు అమలు చేయ కుండా ట్రూ అప్ చార్జీలు, ఇంధన సర్దుబాటు చార్జీ లంటూ కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెం చుతూ ప్రజలపై భారాలు మోపడం సరికాద న్నారు. స్మార్ట్ మీటర్ల బిగించే ఆలోచనను విరమిం చుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మం డల కమిటీ సభ్యులు యర్నం సాయికిరణ్, నిర్వాసి తులు సీపీఎం నాయకులు ఊకె ముత్తయ్య, షేక్ ఖాసీం, నిర్వాసితులు సత్యవతి, హరినాథ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

పార్టీ కార్యాలయం కూల్చివేత దుర్మార్గం



సమావేశంలో మాట్లాడుతున్న బాడిస రాము

జంగారెడ్డిగూడెం: బుట్టాయగూడెం మండల కేం ద్రంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) కార్యా లయం కూల్చివేత దుర్మార్గ చర్య అని సీపీఐ జంగా రెడ్డిగూడెం మండల కార్యదర్శి జంపన వెంకట రమణ రాజు అన్నారు. శనివారం పార్టీ స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా తహసీల్దార్ దుర్మార్గంగా వ్యవహరించి పార్టీ కార్యాలయాన్ని కూల్చి వేయిం చారని ఆరోపించారు. వెంటనే పార్టీ కార్యాలయం నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యాలయం కూల్చివేతలో పాల్గొన్న అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. సీపీఐ నాయకులపై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సుం కర రాధాకృష్ణ, పి.బాలకృష్ణ, లొట్టి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

వారిని కఠినంగా శిక్షించాలి

వేలేరుపాడు: బుట్టాయిగూడెం మండలంలో సీపీఐ కార్యాలయం కూల్చివేతకు కారకులైన వార్ని కఠి నంగా శిక్షించాలని సీపీఐ వేలేరుపాడు మండల సమితి ప్రభుత్వాన్ని డిమాండ్‌చేసింది. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి బాడిశ రాము మాట్లాడారు. పార్టీ కార్యాలయాన్ని కూల్చడం దుర్మార్గమైన చర్య అన్నారు. సమావేశం లో నాయకులు సన్నేపల్లి సాయిబాబు, కారం ధారయ్య, సర్పంచ్ పిట్టా ప్రసాద్, కరటం వెంకటే శ్వర్లు, పిట్టా వీరయ్య, యర్రా మధు, బంధం నాగే శ్వరావు, పేర్ల వెంకటేశ్వరావు, తాటి దుర్గారావు, సోడే ప్రసాద్, మడకం దుర్గారావు, కరక ముత్యాలు పాల్గొన్నారు.

వారిపై చర్యలు తీసుకోవాలి

కుక్కునూరు: బుట్టాయగూడెం సీపీఐ కార్యాల యాన్ని కూల్చివేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఐ కుక్కునూరు మండల సమితి కార్యదర్శి మైసాక్షి, వెంకటాచారి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడారు. ఇతర పార్టీ నాయకుల ప్రోద్బలంతో పార్టీ కార్యాలయ్యాన్ని కూల్చేసిన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు వరకా శ్యామల, కొన్నె లక్ష్మయ్య, కూరాకుల బాబూరావు, మడిపల్లి రమణయ్య పాల్గొన్నారు.

షా వ్యాఖ్యలకు 30న నిరసన

చింతలపూడి : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అం బేడ్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా వామపక్షాలు ఇచ్చిన పిలు పులో భాగంగా ఈనెల 30న నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వామపక్ష నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక సీపీఐ కార్యాల యంలో శనివారం సీపీఐ, సీపీఎం నాయకులు సమావేశం నిర్వహించారు. సీపీఎం, సీపీఐల మం డల కార్యదర్శులు పి.పాండురంగారావు, కంచర్ల గురవయ్య మాట్లాడుతూ స్థానిక పాత బస్టాండ్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహం నుంచి బోసు బొమ్మ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహిస్తామన్నారు. వామపక్షాల కార్యకర్తలు, అంబేడ్కర్ అభిమా నులు, దళిత సంఘాలు పాల్గొనాలని కోరారు. సమావేశంలో నాయకులు తోర్లపాటి బాబు, ఆర్‌వీ సత్యనారాయణ, ఎస్ సూర్య కుమార్, డి.సత్యనా రాయణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నాయకులు

బహుముఖ ప్రజ్ఞాశాలి జయపాల్ సింగ్ ముండా



బుట్టాయగూడెంలో మాట్లాడుతున్న సూర్యనారాయణ

బుట్టాయగూడెం: ఆదివాసీల హక్కుల కోసం పోరాడి, వాటిని రాజ్యంగంలో చేర్పించిన బహుముఖ ప్రజ్ఞశాలి జైపాల్ సింగ్ ముండా అని ఆదివాసీ మహాసభ న్యాయ సలహాదారు అయినా పురపు సూర్యనారాయణ అన్నారు. స్థానిక ఆదివాసీ మహాసభ కార్యాలయం వద్ద శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఆదివాసీల హక్కులపై ఆనాడే డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను ఒప్పించి రాజ్యాంగ సభ సభ్యునిగా జైపాల్ సింగ్ ముండా భారత రాజ్యాంగంలో పొం దుపరిచారని గుర్తుచేశారు. జైపాల్ సింగ్ ముండా చిత్రపటాలను 5వ షెడ్యూల్డ్‌లో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటుచేయాలని కోరారు. దేశానికి గోల్డ్ మెడల్ సాధించిన తొలి గిరిజన క్రీడాకారుడైన జైపాల్ సింగ్ ముండా పేరుతో క్రీడాకారులకు అవార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తొలిత కార్యాలయంలోని జైపాల్ సింగ్ ముండా చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

కోర్టు ఆదేశాల ఉల్లంఘనే

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై ఏపీ హై కోర్టు ఆదేశాలను ప్రభుత్వం ఉల్లంఘించిందని ఆదివాసీ మహాసభ న్యాయ సలహాదారు సూర్యనారాయణ అన్నారు. నిర్వాసితులకు సంపూర్ణమైన న్యాయం చేసిన తర్వాతే ప్రాజెక్టు పనులు చేయాలని, కొత్త భూసేకరణ చట్ట ప్రకారం నిర్వాసితులవుతున్న ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ప్రభుత్వం ఎకరం చొప్పున భూమి కేటాయించాల్సి ఉందని తెలి పారు. ఈ నిబంధనలను ప్రభుత్వం ఉల్లంఘించిం దని చెప్పారు. నిర్వాసితులవుతున్న వారిలో 56,495 కుటుంబాలు ఎస్టీలు, 7,134 కుటుంబాలు ఎస్సీలు ఉన్నారని తెలిపారు. వీరిలో 10 శాతం మందికి మాత్రమే భూములు ఉన్నాయని చెప్పారు. 50 వేలకు పైగా భూమిలేని ఎస్సీ, ఎస్టీ కుటుం బాలు నిర్వాసితులు అవుతున్నారని వివరించారు. వీరికి సుమారు 50 వేల ఎకరాల భూమిని సేకరిం చాల్సి ఉన్నా ప్రభుత్వం ఇప్పటివరకూ 426 ఎకరాలు మాత్రమే కొండమొదలు నిర్వాసితుల కోసం సేకరించిందని తెలిపారు. 18 ఏళ్లు నిండిన వారికి ప్యాకేజీ చెల్లించాల్సి ఉందన్నారు. సమావేశం లో సంఘ నాయకులు పూనెం విష్ణు, మిడియం వెం కటేష్, గిన్నెపల్లి వెంకటరెడ్డి, ముచ్చిక రంజిత్‌కు మార్ దొర, యామల యాకోబ్, కొమరం కావేరి, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో వర్గ విభేదాలు

జలపవారిగూడెంలో పోలీస్ పికెట్

కామవరపుకోట: మండలంలోని జలపవారిగూడెం గ్రామంలో టీడీపీలో వర్గ విబేధాలు బగ్గుమ న్నాయి. గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గత కొంతకాలంగా టీడీపీలో రెండు వర్గాల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఇటీవల ఒక వర్గం ఇంకో వర్గం వ్యక్తిపై దాడిచేసి గాయపర్చ డంతో ఎమ్మెల్యే రోషన్ తడికలపూడి పోలీస్ స్టేష న్‌లో ఇరువర్గాలకు రాజీ కుదిరిచే ప్రయత్నం చేశారు. శుక్రవారం రాత్రి సుమారు ఒంటి గంట సమయంలో గ్రామంలోని ఆర్‌సీఎం చర్చి సమీపం లో రెండు వర్గాలు ఒకరిపై ఒకరు కర్రలతో దాడి చేసుకోవడంతో నలుగురికి గాయాలయ్యాయి. వీరిని గ్రామస్తులు 108 వాహనంలో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జంగారె డ్డిగూడెం డీఎస్పీ రవిచంద్ర, ఎస్సై చెన్నారావు ఘటన స్థలానికి చేరుకుని ఇరువర్గాలపైనా కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తడికలపూడి పోలీసు పికెట్ ఏర్పాటు చేశారు.



జలపవారిగూడెం గ్రామంలో పహారా కాస్తున్న పోలీసులు

విధుల్లో నిర్లక్ష్యాన్ని సహించం

కామవరపుకోట: విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహిం చేది లేదని ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ అధికా రులను హెచ్చరించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మేడవరపు విజ యలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లా డారు. కళ్లచెరువు వద్ద వంతెన నిర్మాణం టెండర్ల దశలో ఉందని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రమేష్, వైస్ ఎంపీపీ కనికెళ్ల రత్నకుమారి, అధికా రులు, సర్పంచులు పాల్గొన్నారు.

సొసైటీ తీర్మానం

కొయ్యలగూడెం: కొయ్యలగూడెం ప్రాథమిక వ్యవ సాయ సహకార పరపతి సంఘం త్రిసభ్య కమి టీలో ఈ దఫా నాయీ బ్రాహ్మణులకు చోటు కల్పిం చాలని సంఘం శనివారం తీర్మానించింది. మదు తూరి సత్యనారాయణను కమిటీలోకి తీసుకోవాలి సూచించింది. నాయీ బ్రాహ్మణులకు సముచిత స్థానాన్ని కల్పించడంలో కూటమి నాయకులు చొర వ చూపాలని కోరింది. ఆకుల నరసయ్య, వి.రా ఘవ, ఎం వెంకటేశ్వరరావు, కె.గంగాజలం, ఎస్ గణేష్, ఎస్ వెంకటేష్, ఎం సత్తిబాబు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

ఏలూరు (టూటౌన్): కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఇఫ్టూ ఏలూరు నగర కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. స్థానిక ఇఫ్టూ అనుబంధ మార్కెట్ యార్డ్ కూరగా యల వర్కర్స్ యూనియన్ 35వ వార్షిక సభ ఇఫ్టూ జిల్లా కార్యాలయంలో యూనియన్ ప్రెసిడెంట్ బాడిత వీరభద్రం అధ్యక్షతన శనివారం నిర్వహిం చారు. శ్రీనివాసురావు మాట్లాడుతూ హమాలీ కార్మి కులకు భద్రత, ఉపాధి రక్షణకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అయ్యప్పా పాహిమాం.. గోవిందా రక్షమాం



పడి పూజ చేస్తున్న అయ్యప్ప దీక్షాధారులు



పేడతుల్లు వేస్తున్న దీక్షాధారులు

ద్వారకాతిరుమల: అయ్యప్పా పాహిమాం.. గోవిందా రక్షమాం అంటూ దీక్షాధారులు చేసిన భజ నలతో క్షేత్రం మార్మోగింది. ద్వారకాతిరుమల గ్రామంలో ఒక దీక్షాదారుడి ఇంటి వద్ద శుక్రవారం రాత్రి నిర్వహించిన అయ్యప్ప పడి పూజ కనులపం డువగా జరిగింది. తొలుత దీక్షాధారులు అరటి బోదెలు, అరటి దొప్పలతో పడిని నిర్మించి, పచ్చి పూలతో శోభాయమానంగా అలంకరించారు. పడిలో అయ్యప్ప ఉత్సవ మూర్తిని వేంచేపు చేశారు. అనం తరం అరటి దొప్పలతో నిర్మించిన 18 మెట్లపై కర్పూరాన్ని వెలిగించి పడి పూజను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయ్యప్ప, గోవింద దీక్షాధారులు భజనలు నిర్వహించి, పేటతుల్లి వేశారు. దాంతో ఆ ప్రాంతంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. స్వాము లంతా కలిసి అల్పాహారం స్వీకరించారు.

ఎక్సైజ్ అధికారుల దాడులు

చింతలపూడి : నవోదయం కార్యక్రమంలో భాగంగా నాగి రెడ్డిగూడెం గ్రామంలో శనివారం సారా స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. నాగిరెడ్డిగూ డెంకు చెందిని ముగ్గురు మహిళలను అదుపులోకి తీసుకు ని, 10 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్టు సీఐ పి.అశోక్ తెలిపారు. 2,000 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామ న్నారు. గ్రామ సచివాలయం వద్ద సారా తయారీ, విక్ర యాలపై 14405 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలం టూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశామని తెలిపారు. దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్లు భోగేశ్వరావు, ఫణి కుమార్, సీఐలు బి.సత్యనారాయణ, కె.ధనరాజ్, ఆర్ సత్యవతి, ఎండీ ఆరీఫ్, రవీంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.